# విజయం ఖాయం.. మెజార్టీయే లక్ష్యం



కొత్తపేటలో ఎల్బీనగర్ నియోజకవర్గం క్రిష్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



కొత్తపేటలో ఎల్బీనగర్ నియోజకవర్గం క్రిష్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతు ప్రకటించి ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



మరాఠి కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, తదితరులు



ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, సీనియర్ నాయకుడు కోతి నర్సిరెడ్డి, తదితరులు



.. చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, తదితరులు



హైకోర్టు కాలనీలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో..



చంపాపేటలో.. బీఆర్ఎస్ మహిళా నేతలు, కార్యకర్తలు

- బీఆర్ఎస్‌కు అండగా సబ్బండ వర్గాలు
- సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి
- సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అడగాలి
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ జోన్‌బృందం, నవంబర్ 3: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని క్రిష్టియన్లంతా బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఎల్బీనగర్ నియోజకవర్గం క్రిష్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకటించింది. కొత్తపేటలోని హోసన్న మందిరంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి.. బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిష్టియన్ అసోసియేషన్ ప్రతినిధులు జాకబ్, దేవానంద్, ప్రసాద్, సాల్మెన్, మాథ్యూస్, మెగార్, ఆనందం, ఏసుపాదం, టైటాన్ బాబు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

**జోరుగా ఇంటింటి ప్రచారం..**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కొత్తపేట, చైతన్యపురి డివిజన్లలో నాయకులు వివిధ కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, మాజీ అధ్యక్షుడు కోతి నర్సిరెడ్డి, పవన్, తులసీదాస్, వీరన్న యాదవ్, రమణారెడ్డి, నరహరి, సంగీత, ప్రవీణ్‌చారి, విజయరంగ, పాశం శ్రీకాంత్, కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీనగర్ నాయకులు ఇటిక్యాల యాదగిరి, జోగు నాగేశ్, యాసిన్, బట్టు ఆంజనేయులు, నాని తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటికీ బీఆర్ఎస్..**

హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ, సాయినగర్, అరుణోదయనగర్ కాలనీల్లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కృషితో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా వాహనదారులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించారని పేర్కొన్నారు. వర్షాకాలంలో వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేకంగా కాలనీల్లో ట్రంక్‌లైన్లు నిర్మించారని వివరించారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించి ప్రజలకు అన్నివిధాలుగా అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, డివిజన్ జనరల్ సెక్రటరీ యానాల కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, సత్తిరెడ్డి, రవీందర్‌రెడ్డి, డ్యాగల రాకేశ్, లింగం మనోజ్, పారంద రమేశ్, సుధాకిశోర్, కృష్ణ, గంగని నాగేశ్, మహిళా అధ్యక్షురాలు అంజలి, మహేందర్‌రెడ్డి, ఎ.అనిల్‌రెడ్డి, శంకర్, రజిత, శ్రీవేణి, రేణుక, రజిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.



గుంటి జంగయ్య నగర్‌లో జరిగిన చేరికల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**బీఆర్ఎస్ అభ్యర్థులదే విజయం**

పది సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పునాదులు వేస్తున్నాయని మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా శనివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి వీరన్నగుట్టకాలనీ, మరాఠి కాలనీల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గం రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించుకుంటామని ప్రజలు వాగ్దానం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, నాయకులు పోచబోయిన జగదీశ్‌యాదవ్, సిద్దగోని జగదీశ్‌గౌడ్, కేకేఎల్ గౌడ్, పారంద నర్సింగ్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, సిద్దగోని నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బొట్టుపెట్టి బీఆర్ఎస్‌కు ఓటు అడిగి...**

అభివృద్ధిని చూడండి కారుగుర్తుకు ఓటు వేయండని బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. చంపాపేట డివిజన్ పరిధిలోని ఉదయ్‌నగర్, మల్‌రెడ్డి రంగారెడ్డి నగర్, సామ సరస్వతి కాలనీ, పవన్‌పురి కాలనీ, సాయిరాంనగర్, క్రాంతినగర్ కాలనీల్లో శుక్రవారం బీఆర్ఎస్ మహిళా నేతలు, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి ఓటర్లను కలిసి బొట్టుపెట్టి అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోజ, రమాదేవి, గోకుల్ సరోజ, కవిత, విజిత, మాధవి, అనురాధ, పద్మావతి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరైన గుంటి జంగయ్య నగర్ బస్తీ ప్రజలు

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

వనస్థలిపురం, నవంబర్ 3: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా వడ్డెపల్లికి చెందిన బుషిపాక నర్సింహ(41) బతుకు దెరువు కోసం కొన్నేళ్ల క్రితం నగరానికి వచ్చాడు. భార్య రాధిక, ఇద్దరు పిల్లలతో కలిసి వైదేహినగర్‌లో నివాసముంటూ, ఆటో నడుపుతున్నాడు. కాగా కొంత కాలంగా భార్యపై అనుమానంతో ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. పలు మార్లు పెద్ద మనుషుల సమక్షంలో సర్ది చెప్పారు. కాగా రెండు రోజుల క్రితం ఇద్దరికి గొడవ జరగడంతో రాధిక ఇద్దరు పిల్లలను తీసుకుని తల్లిగారింటికి వెళ్లిపోయింది. ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న నర్సింహ మనస్థాపంతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అప్పటికే నర్సింహ మృతి చెందినట్లు నిర్ధారించుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల నిర్వహణపై సమీక్ష

ఎల్బీనగర్, నవంబర్ 3: ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణపై వ్యయ పరిశీలకుడు ఐఆర్ఎస్ అధికారి ప్రియరంజన్ శ్రీవాస్తవ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల అధికారులు, సిబ్బంది, వ్యయ విభాగం, అకౌంటింగ్ విభాగం, ఇతర విభాగాల అధికారులతో వ్యయ పరిశీలకుడు ప్రియరంజన్ శ్రీవాస్తవ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తగు రీతిలో స్పందించాలన్నారు. ఆయా విభాగాలు తమ అంశాలపై పారదర్శకంగా పనిచేయాలన్నారు. ఎల్బీనగర్ రిటర్నింగ్ అధికారి పంకజ, ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ, ఏఆర్‌ఓ అరుణకుమారి, సీపీ ప్రసాద్‌రావు, నోడల్ అధికారులు, వ్యయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ నగర్ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

- తొలి రోజు రెండు నామినేషన్ల దాఖలు

ఎల్బీనగర్, నవంబర్ 3: ఎల్బీనగర్ నియోజకవర్గంలో శుక్రవారం నుంచి నామినేషన్ల దాఖలు ప్రక్రియ మొదలయ్యింది. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి తొలిరోజు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం వద్ద నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడంతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రిటర్నింగ్ కార్యాలయానికి ఇరువైపులా వంద మీటర్ల దూరంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసి 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా చామకూర రాజయ్య తన నామినేషన్‌ను ఎల్బీనగర్ రిటర్నింగ్ అధికారి పంకజకు దాఖలు చేశారు. అదే విధంగా ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా మంచాల శ్రీకాంత్ తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి పంకజకు అందజేశారు.